## ఏచూరి మృతికి సంతాపం



జూలూరుపాడు, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)
సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో చనిపోవడం జరిగింది. వారి మరణం పట్ల సిపిఎం పార్టీ జూలూరుపాడు మండల కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తుంది. అలాగే వారి కుటుంబానికి సానుభూతిని తెలియజేస్తూ ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మాట్లాడుతూ.. పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శిగా పనిచేస్తూ సీతారాం ఏచూరి చనిపోవడం సిపిఎం పార్టీకి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని ఆయన అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి మండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు భానోత్ ఈశ్వర్, బానోత్ మధు, గడిదేష్, కనకరత్నం, శ్రీను, జల్లిక రాధాకృష్ణ, పార్టీ సీనియర్ సభ్యులు బొల్లి లక్ష్మయ్య, పార్టీ శాఖ కార్యదర్శిలు ఇల్లంగి సీతారాములు, బోడ అభిమిత్ర, పార్టీ సభ్యులు అలమల దానయ్య, పేరుమల్ల పవన్, భాను శంకర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.పీ రామ సహాయం రఘురాం రెడ్డికి స్వాగతం పలికిన రజాక్



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎం.పీ రామసహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం పర్యటనలో భాగంగా సింగరేణి ప్రాంతమైన కొత్తగూడెం ఏరియాలోని, ఏరియా వర్క్ షాప్ వచ్చిన సందర్భంగా వారికి శాలువా, బొకేతో ఘన స్వాగతం పలికిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్ టియుసి నాయకులు, అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు సొంతింటి పథకం, ఇన్కమ్ టాక్స్ కు సంబంధించిన అంశాలపై పార్లమెంట్లో మాట్లాడతానని, సింగరేణిలో ఉద్యోగులకున్న సమస్యలపై యాజమాన్యంతో మాట్లాడతానని ఉద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్, సింగరేణి, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, ఎలక్షన్స్ ఏదైనా సరే విజయం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంతోనే, ఎలక్షన్లలో ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, కార్మిక సమస్యలను అధికమించుటలో ఐఎన్టియుసి ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆళ్ళ మురళి, నాగ సీతారాములు, నాగేంద్ర త్రివేది, డాక్టర్ శంకర్ నాయక్, వర్క్ షాప్ ఇంజనీర్స్ బోడ శంకర్, టి.అనిల్, చీకటి కార్తీక్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్కే గౌస్, ట్రెజరర్ భీముడు,ఫిట్ కార్యదర్శిలు చిలక రాజయ్య, గోపు కుమార స్వామి, ఎం.డి సత్తార్ పాష, బ్రాంచ్ నాయకులు సకినాల సమ్మయ్య, కమల్ పాషా, గోల్కొండ నవీన్,పోశం శ్రీనివాస్,ఐమన్స్, నాయకులు యాకుబుద్దీన్, ప్రభాకర్, యు.రమేష్ బాబు , నల్లని ప్రభాకర్, జయరాజ్, కొప్పుల కుమార్, బాబద్దీన్, బి.గోపాల్, శ్రీకాంత్ శర్మ, శ్రీమన్నారాయణ, సముద్రాల శ్రీనివాస్, ప్రభాకర్,అసిస్టెంట్ సెక్రటరీ చందులాల్, అలీ బేగ్, దుర్గ ప్రసాద్, వెంకటస్వామి, ఎండి గౌస్, జడల చంద్రశేఖర్, ప్రభాకర్, ప్రవీణ్ కుమార్, సమ్మయ్య, బాబర్ పాషా, మోహన్, నరేష్, కట్ట నరసింహారా వు, రమేష్, గిరిబాబు, శివరాం, వాసంతిక, లత, అనూష, హనీఫ్, మోహన్లాల్, బండి సంపత్, లింగయ్య, ఎస్కే అధర్, ఎల్లయ్య, కనకయ్య, మల్లికార్జున్, రెహమాన్ ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం మార్క్సిస్టు మేధావిని కోల్పోయింది

- ఏచూరి మరణం భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి
- సీతారాం ఏచూరి కి సిపిఎం జిల్లా కమిటీ నివాళులు




కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)
సిపిఎం అఖిలభారత కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం వలన దేశం ఒక కమ్యూనిస్టు యోధుడిని కోల్పోయిందని భారత కమ్యూనిస్టు ఉద్యమానికి ఏచూరి మరణం తీరని లోటుని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో ఏచూరి సంతాప సభ జరిగింది ముందుగా ఏచూరి చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మల్లు లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశలోనే వామపక్ష భావజాలానికి ఆకర్షితులై తన తుది శ్వాస విడిచే వరకు ఎర్రజెండా నీడలో పయనించడమే కాకుండా ఎంతో మందిని ప్రభావితం చేసిన గొప్ప కమ్యూనిస్టుగా కామ్రేడ్ ఏచూరి కీర్తిని గడించాడని ఆమె కొనియాడారు. కేవలం జాతీయ నాయకుడిగానే కాకుండా అంతర్జాతీయంగా జరిగే పరిణామాల్లో జోక్యం చేసుకొని అంతర్జాతీయ కమ్యూనిస్టుగా కూడా ఏచూరి పేరు సంపాదించారని ఆమె అన్నారు. పార్లమెంటు సభ్యుడిగా తన సమయం అంతా దేశం ఎదుర్కొంటున్న సమస్యలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజా గొంతుకగా రాజ్యసభలో నిలిచారని ఆమె అన్నారు. నేటి తరం యువ కమ్యూనిస్టులకు సీతారామయ్య చూరి ఆదర్శమని ఆమె కొనియాడారు. వామపక్ష మేధావిగా ఎన్నో సమస్యలకు పరిష్కారం మార్గాలు చూపగల సామర్థ్యం ఉన్న గొప్ప కమ్యూనిస్టు నాయకుడనీ అన్నారు. బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా లౌకిక పార్టీలను ఏకం చేసి బిజెపిని ఒంటరిపాటి చేయడంలో కామ్రేడ్ ఏచూరి కీలక పాత్ర పోషించి ఈ దేశానికి లౌకిక ప్రజాస్వామ్యం ప్రాధాన్యత ఏమిటో చట్టసభల ద్వారా తన వానిని వినిపించిన గొప్ప మేధావి దార్శినికుడు ఏచూరి అని అన్నారు. మార్క్సిస్టు మేధావిగా సిపిఎం మాత్రమే కాకుండా ఇతర రాజకీయ పార్టీలలో కూడా అలాంటి గౌరవాన్ని కామ్రేడ్ పొందాడని అన్నారు. దేశం ఒక మార్క్సిస్టు మేధావిని పోరాట యోధున్ని కోల్పోయిందని ఆమె దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కామ్రేడ్ ఏచూరి పైనుంచి నా బాటలో సమ సమాజ స్థాపనకై తుది శ్వాస వరకు ఎర్రజెండా నీడలో కష్టనష్టాలను ఎదుర్కొని పయనించడమే కామ్రేడ్ ఏచూరి కి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన ఆశయ బాటలో కొనసాగాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు ఏజే రమేష్, ఎం జ్యోతి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు, సీనియర్ నాయకుడు యమ్ యన్ రెడ్డి, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, నాయకులు కే సమ్మయ్య, కాళంగి హరికృష్ణ, బి వీరభద్రం, డి వీరన్న, సందకూరి లక్ష్మి, జునుమాల నగేష్, జి రాజారావు, ఎమ్మెస్ ప్రకాష్, కే హెచ్ ప్రసాద్, అమరసింగ్, అన్నవరపు ఇందిరా, యన్ యస్ రాజు, ప్రమోద్, రమేష్, బాబు, బాలకృష్ణ, ఉగ్గం కోటేశ్వరరావు, పద్మ, రమ తదితరులు పాల్గొన్నారు.

# పాల్వంచలో రూ.5.63 కోట్లతో రెండు సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి ఆమోదం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)
పాల్వంచ మండలంలోని శ్రీనివాసా కాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల నిర్మాణానికి పరిపాలనా, సాంకేతిక ఆమోదం లబించించని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. గురువారం అయన ఇందుకు సంబందించిన వివరాలు వెల్లడించారు. శ్రీనివాస కాలనీ, పాండురంగాపురంలో సబ్‌స్టేషన్‌లు ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలోని అంతరాయాలు తగ్గి, పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడం సులభతరం అవుతుందని తెలిపారు. శ్రీనివాస కాలనీ, పాండురంగాపురం గ్రామాల్లో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌ల ఏర్పాటుకు త్వరలో ప్రారంభం అవుతుందని, శ్రీనివాస కాలనీలో 5 ఎంవీఏ పవర్ నాలుగు ట్రాన్స్ఫార్మర్లు నాలుగు 11 కేవీ ఫీడర్లతో సబ్‌స్టేషన్ నిర్మించడం జరుగుతుందని, దీని ద్వారా వేంకటేశ్వర హిల్స్ కాలనీ, శ్రీనివాస కాలనీ, అయ్యప్పనగర్, మరియు పేటచెరువు ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించనుంది. ఈ ప్రాజెక్టు కోసం రూ. 2.19 కోట్ల నిధులు కేటాయించారని తెలిపారు. అదేవిధంగా, పాండురంగాపురంలో ఏర్పాటు చేయబోయే సబ్‌స్టేషన్ కోసం కూడా 5 ఎంవీఏ నాలుగు పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 11 కేవీ ఫీడర్లతో పాటు పాండురంగాపురం, నర్సంపేట, ప్రభాత్‌నగర్, యెల్లందులపాడు ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు రూ. 3.43 కోట్ల నిధులు కేటాయించారని, మొత్తం రెండు సబ్స్టేషన్ల నిర్మాణానికి రూ.5.63 కోట్లు నిధులు మంజురైయ్యానని తెలిపారు.

### పాల్వంచ వరద బాధితులకు రూ.15.18 లక్షల సాయం

పాల్వంచలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన కుటుంబాల కు ప్రభుత్వం ఆర్థిక సాయం మంజూరు చేసిందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. 92 మంది వరద బాధిత కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 16,500 చొప్పున నష్టపరిహారం అందించడం జరిగింది. పాల్వంచ మండలంలోని ఉల్వనూర్, కొట్టూరు, లక్ష్మిదేవిపల్లి గ్రామాలకు, అదేవిధంగా పాల్వంచ మునిసిపాలిటీలోని ఇందిరానగర్ కాలనీ, శివనగర్, ఒడ్డుగూడెం, వనమా కాలనీలలో మొత్తం 92 కుటుంబాలకు కలిపి రూ. 15,18,000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని కూనంనేని తెలిపారు.

## డా.విజేంద్రరావు మృతి వైద్య రంగానికి

# తీరనిలోటు





- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని
- పలువురు ప్రముఖులు ఘన నివాళి..



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు విజేంద్రరావు మృతి వైద్యరంగానికి తీరని లోటని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. గణేష్ బస్తీలోని విజేంద్రరావు స్వగృహంలో ఆయన మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స నిపునులుగా కొత్తగూడెం ప్రాంత ప్రజలకే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరికో వైద్యం అందించారని తెలిపారు. సమాజసేవకుడిగా సేవలందించారని, రోటరీ క్లబ్ నాయకుడిగా వేలాది మందికి ఉచితంగా కృత్రిమ అవయవాలు అందించారన్నారు. విద్యావేత్తగా ఎందరికో విద్య అందించారని ఇలాంటి ప్రముఖ వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు.

### దళిత నాయకుల ఘన నివాళి...

కొత్తగూడెం ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ విజేందర్ రావు పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య మద్దెల. శివకుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాల మహానాడు రాష్ట్ర నాయకులు గిడ్ల. పరంజ్యోతి, ఆన్తోటి. పాల్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు కొప్పురి.నవతన్ తదితరులు పాల్గొన్నారు.



### కొత్తగూడెం బార్ సంతాపం :

ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు మానవసేవయే మాధవ సేవగా భావించే వ్యక్తి, రోటరీ క్లబ్ లో గవర్నర్గా అనేకమంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించి,వైద్య వృత్తిలో గొప్ప పేరు తెచ్చుకున్న ప్రముఖ వైద్యులు విజేందర్ రావు మరణం తీరనిలోటు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, వారి ఆత్మకు శాంతి కలగాలని గొప్ప వైద్యుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కినేని సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు, కార్యదర్శి ఎం.ఎస్.ఆర్ రవి చంద్ర, కార్యవర్గ సభ్యులు సాధిక్ పాషా,దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, ఎన్. ప్రతిభ సీనియర్ జూనియర్, న్యాయవాదులు పాల్గొన్నారు.



## ఎంపితో కలిసి సింగభూపాలెం ప్రాజెక్టు పరిశీలించిన నాగా సీతారాములు

కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం ప్రాజెక్టును ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డితో కలిసి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల వినతి మేరకు ప్రాజెక్టును పటిష్టంగా ఉంచేందుకు అవసరమైన చర్యలతో పాటు ఈ ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు అధికారులతో ఎస్టిమేషన్ తయారు చేయించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపుడి రాజశేఖర్, కొత్తగూడెం సోసైటీ చైర్మన్ మండే వీరహనుమంతరావు, మాజీ ఎంపీటీసీ భద్రం, కిసాన్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి శ్రీనివాస్, పైడా ప్రసాద్, నాగార్జున, జిల్లా కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, భాగం మోహన్ రావు,చందర్,రాచబంటి బాబు,చంద్రయ్య,బత్తుల.కేశవరావు,ఎట్టి బాస్కర్, గరిక. సాంబయ్య, బైరు సాంబయ్య ,శ్రీనివాసరెడ్డి,గరిక జయరాజు, నర్రా అజయ్, గురిజాల సీతయ్య, భద్రూ, అమ్ము, చిమట నాగేశ్వరావు, నాగయ్య, శ్రీను, జిల్లా సోషల్ మీడియా రాష్ట్ర సెక్రటరీ రామలక్ష్మణ్, సేవాదళ్ అధ్యక్షులు నరేష్,యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.కె అబిద్, సెక్రటరీ కోటేష్ నాయక్, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు ఎండి. కరీమ్ పాషా, యువజన కాంగ్రెస్ నాయకులు తేజావత్.శ్రీను, సాయి నాగరాజు, ప్రసాద్, సూరయ్య ,రవీందర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఏచూరి మృతిపట్ల కూనంనేని సంతాపం



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

సిపిఐ (ఎం) జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి (72) మృతిపట్ల సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సంతాపాన్ని ప్రకటించారు. విద్యావేత్తగా ఉన్న ఏచూరి సిపిఎం పార్టీలో చేరి క్రియాశీలంగా నిలిచారని, అనేక ప్రజా, కార్మికోద్యమాలను నాయకత్వం వహించారని, దేశంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. సిపిఎం, అనుబంధ ప్రజా సంఘాల్లో ఎన్నో పదవులు చేపట్టి అంచెలంచెలుగా దేశ నాయకుడిగా ఎదిగాడని అన్నారు. బలమైన రాజకీయ నాయకున్ని దేశం కోల్పోయిందని, ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని అన్నారు.

## సీతారాం ఏచూరి మృతి పట్ల 'పొదెం' సంతాపం



భద్రాచలం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

కమ్యూనిస్టు పార్టీ దేశ నేత సీతారాం ఏచూరి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్, ఏఐసీసీ మెంబర్, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దేశ రాజకీయాల్లో సీతారాం ఏచూరి తనదైన శైలిలో పాత్ర పోషించారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలు చేసిన ఘనత సీతారాంకే దక్కిందన్నారు. విద్యార్థి నేతగా, రాజ్యసభ సభ్యుడిగా అనేక సేవలందించారని తెలిపారు. దేశ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేశారు.సీతారాం ఏచూరి లేని లోటు తీరనిది అని పొదెం వ్యాఖ్యానించారు.

## విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ హైదరాబాద్ వారి సహకారంతో లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న నిరుపేద గిరిజన 80 మంది విద్యార్థులకు లక్ష్మీదేవి పల్లి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమణారెడ్డి చేతులమీదుగా బ్యాగ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యులు గుగులోత్ రూప్లా నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజా మొగిలి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, ఉపాధ్యాయులు సరియా, ప్రసూన రాణి, గ్రామస్తులు జలీల్ పాషా, అజ్మీరా మోహన్, విజయ్,గోపాల్, రమేష్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఓరెంటేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్




కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లకు ఓరియన్టేషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కార్యక్రమం కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ నందు తేదీ.02.09.2024 నుండి 12.09.2024 వరకు నిర్వహించడం జరిగింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఓటు జిఎం, కొత్తగూడెం ఏరియా జీవి కోటి రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ట్రైనింగ్ కార్యక్రమము తేదీ.02.09.2024 నుండి 12.09.2024 వరకు కొత్తగూడెం ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్ లలో పనిచేస్తున్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ కు ఈ పది రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వర్క్ మెన్ ఇన్స్పెక్టర్స్ వారు పని చేసే డిపార్ట్మెంట్, మైన్స్ నందు అందరికీ రక్షణ తో ఎలా పని చేయాలో తెలియజేయాలని తద్వారా రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిని చేయగలుగుతామని తెలియజేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వర్క్ ఇన్స్పెక్టర్స్ తో ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా రక్షణతో బొగ్గు ఉత్పత్తి, రవాణాకు అవసరమైన సలహాలను సూచనలను అడిగి తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎస్.ఓ. టు జి.యంతో పాటు డిజిఎం(పర్సనల్), బి. శివ కేశవరావు, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, వి.టి.సి ఆఫీసర్ కలవల చంద్రశేఖర్, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, వి.టి.సి స్టాఫ్, శిక్షణకు వచ్చిన ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంపై అవగాహన

కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలో ఉన్న రేగళ్లతండా ఆశ్రమ గిరిజన ఆశ్రమ పాఠశాల నందు పోషణ మాసంలో భాగంగా కౌమర దశ బాల బాలికలకు పౌష్టికహార ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఎత్తు, బరువు చూడడం జరిగింది. పాల్వంచ ప్రాజెక్ట్ సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ కౌమర దశ పిల్లలు తీసుకోవలసిన పౌష్టికాహారం, రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత బాలల పరిరక్షణ విభాగం సేవలు, బాల్య వివాహాలు మంచి స్పర్శ చెడు స్పర్శ గురించి వివరించి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైకెడి భవాని, సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి, డిసిపియు కౌన్సిలర్ కళ్యాణి, హెల్త్ డిపార్ట్మెంట్ సూపర్వైజర్ శకుంతల, ఏఎన్ఎం నీలా, పంచాయతీ సెక్రటరీ మహమ్మద్ ఇస్మాయిల్, సెక్టర్ అంగన్వాడీ టీచర్లు బాల బాలికలు పాల్గొన్నారు.

## తలసేమియా బాధితురాలికి కొల్లి ఫౌండేషన్ చేయూత

కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

లక్ష్మీదేవిపల్లి మండలం మైలారం గ్రామపంచాయతీ పరిధి ఎస్.కె మాఫ్రీన్ అనే అమ్మాయి దీర్ఘకాలికంగా తల సేమియా వ్యాధితో బాధ పడుతున్న విషయం కొల్లి ఫౌండేషన్ ఫౌండర్ కల్పనా చౌదరి గారి దృష్టికి రావడంతో రావడంతో వెంటనే స్పందించి బాధిత మహిళకు తన వంతు సహాయంగా బ్లడ్ ఏర్పాటు చేసి ట్రీట్మెంట్ చేపించి ఒక నెలకు సరిపడా మెడిసిన్ ఆర్థిక సహాయం(2500/-) లక్ష్మీదేవిపల్లి మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది అందులో భాగంగా లక్ష్మీదేవి పల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ %+%. రమణారెడ్డి గారు వారి వంతు సహాయంగా 2600/- రూపాయలను సహాయం చేయడం జరిగింది మొత్తం ఐదు వేల రూపాయలను ఎస్సై రమణారెడ్డి చేతులమీదుగా అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కొల్లి ఫౌండేషన్ జిల్లా బాధ్యులు గుగులోతు రూప్లా నాయక్, ఫౌండేషన్ వాలంటీర్ జలీల్ పాషా, రమేష్, మోహన్, గోపాల్, విజయ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- కేంద్రం తక్షణమే రూ.10వేల కోట్లు విడుదల చేయాలి
- ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలి
- దెబ్బతిన్న పంటలకు, రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు చెల్లించాలి
- రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి
- కలెక్టరేట్ ధర్నాలో కూనంనేని
- జిల్లా నలు మూలల నుండి కదలివచ్చిన సిపిఐ శ్రేణులు




కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

మొన్న వచ్చిన వర్షాలకు పెద్ద ఎత్తున వరదలు వచ్చాయని, ఆ వరదల ధాటికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కనీవిని ఎరుగని నష్టం జరిగిందని, ఈ విపత్కర పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎంఎల్ఎం కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా హాజరైన కూనంనేని మాట్లాడారు. వర్షాలు, వరదల కారణంగా ఎంతో ఇబ్బంది ఎదురైందని, ఈ ప్రకృతి విపత్తుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లను విడుదలచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి సహాయం చేస్తూనే ఉందని, నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు రూ.5644 కోట్లుగా తేలిందని, ఆ తర్వాత క్షేత్రస్థాయి పర్యటన లెక్కల ప్రకారం నష్టం రూ.6 వేల కోట్లుగా తేలిందని చెప్పారు. ఈ మొత్తాన్ని కేంద్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో మానేరు, మున్నేరు కారణంగా వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని, ప్రజలు చాలా మంది కట్టుబట్టలతో మిగిలారని, చెప్పారు. తినేందుకు ఆహారం, తాగేందుకు మంచినీరు లేని పరిస్థితిని అక్కడి ప్రజలు ఎదుర్కొన్నారని, ఏళ్ల తరబడి కట్టుకున్న వారి సౌదాలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంటే నిశ్చేష్టులై ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారని, ఆఖరికి ఓ కుటుంబానికి చెందిన భార్య, భర్త నీటి ప్రవాహంలో కొట్టుకుపోగా, పిల్లలు మాత్రమే మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భద్రాద్రి జిల్లాలో కిన్నెరసాని ప్రభావంతో పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాలు నీట మునిగాయని, ఇల్లు, గొడ్డు, గోదా, కొట్టుకుపోయాయని చెప్పారు. అసలే పేద ప్రజలు కావడంతో ఇప్పుడు వారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయని, రోడ్లు, కల్వర్టులు కొట్టుకుపోయాయని, రాకపోకలు నిలిచిపోయాయని చెప్పారు. సిపిఐ ఆధ్వర్యంలో వారిని తక్షణమే ఆదుకునేందుకు నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు, ఇళ్ల నష్టానికి రూ.16500 ఇస్తోందని, ప్రస్తుత ధరల ప్రకారం పరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఎకరాకు రూ.30వేలు, ఇళ్లకు రూ.50 వేలు ఇవ్వాలని, వరదల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.10 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలన్నారు. బాధితలును పరామర్శించేదుకు వచ్చిన కేంద్రమంత్రుల బృంధంగా కంటితుడుపు చర్యగా పర్యటన సాగించాలని, బాధితులకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని మండిపిడ్డారు. ఏ మేరకు నష్టం జరిగింది.. ఏ స్థాయిలో ఆదుకోవాలో కూడా కేంద్రానికి స్పష్టమైన అవగాహనబిలేదని, బారేడు మాటలు మాట్లేడే కిషన్ రెడ్డి బాధ్యతను విస్మరించారని యద్దేవా చేశారు. వానా కాలానికి ముందుగానే బలహీనంగా ఉన్న రోడ్లు, భవనాల విషయంలో ముందస్తుగానే ప్రభుత్వం మేల్కొని వాటికి మర్మత్తులు చేయడం, అవసరమైతే తొలగించి కొత్తవాటి ఏర్పాటుకు పూనుకోవాలని చెప్పారు. ఈ వర్షాలు, వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని తక్షణమే వాటికి శాశ్వత మరమ్మత్తులు చేయాలని, ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా గృహాలు మంజూరీ చేయాలని, కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలకు వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరను తగ్గించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, జనాభా లెక్కలను, కులగణనను వెంటనే చేపట్టాలని, దరఖాస్తు దారులందరికీ సంక్షేమ పథకాలు మంజూరీ చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్రావు కు సిపిఐ ప్రతినిధి బృంధం అందజేసింది. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు, సానుభూతి పరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముఖ ద్వారం అరుణ వర్ణమైంది. మండుటెండలో ఎర్రజెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కే సారయ్య, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాస్, మున్నా లక్ష్మీ కుమారి, ఎసిడి సలీం, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, మండలాల, పట్టణాల కార్యదర్శులు వాసిరెడ్డి మురళీ, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా ధస్రు, గుగులోత్ రామ్ చందర్, జీ రామకృష్ణ, ధర్మ, డి సుధాకర్, వాగబోయిన రమేష్, బొర్రాకేశవులు, యూసఫ్, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు కంచర్ల జమలయ్య, రత్నకుమారి, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, వట్టికొండ మల్లిఖార్జున రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, నాగుల్ మీరా, భూక్యా శ్రీనివాస్, పేరాల శ్రీను, జక్కుల రాములు, కోమారి హనుమంతరావు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

## నువ్వు గాంధీవా.. లేక గాడ్సేవా..

- టిఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్య పూర్ణ
- అరికెపూడి గాంధీ పై తీవ్రంగా మండిపాటు



కొత్తగూడెం, సెప్టెంబరు12(కెరటం ప్రతినిధి)

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది ప్రజా పాలన లేకుంటే కాంగ్రెస్ రౌడీ రాజ్యమా అని, ఓవైపు ప్రజా పాలన అంటూ మరోవైపు పట్టపగలే ఒక ఎమ్మెల్యే మీద దాడి చేయడం ప్రజా పాలన ఎలా అవుతుందని, ఏది ప్రజాపాలన కాదు రౌడీ రాజ్యం అని బిఆర్ఎస్ పార్టీ లక్ష్మిదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ లావుడ్యా పూర్ణ మండిపడ్డారు. కెసిఆర్ నాయకత్వంలో పదేళ్ల పాలనలో శాంతిభద్రతలు ఏ విధంగా ఉండే తొమ్మిది నెలల కాలంలో స్కాం గ్రేస్ రౌడీ రాజ్యంలో శాంతిభద్రత ఎలా ఉందని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. అరికెపూడి గాంధీకి దమ్ము ధైర్యం ఉంటే నీ పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎమ్మెల్యేగా గెలవాలని సవాలు విసిరారు. ఎన్నో ఆశలు ఆకాంక్షలతో చావు నోట్ల తలపెట్టి కేసీఆర్ నాయకత్వంలో సాధించుకున్న రాష్ట్రం సస్యశ్యామలం నుండి స్మశానం వైపు వెళుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వరద ముప్పుతో ఖమ్మం ప్రజలు అల్లాడుతుంటే ముగ్గురు మంత్రులు ఉండి కూడా కనీసం సహాయం చేయలేని స్థితిలో నుండి కెసిఆర్ నాయకత్వంలో ఖమ్మం ప్రజలను కాపాడుకుందాం అని హరీష్ రావు నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అందరూ ఖమ్మానికి వస్తే ఖమ్మంలో కయ్యం పెట్టిన స్థితి కాంగ్రెస్ పార్టీదని, అట్లాంటి రాక్షస పాలనలో తెలంగాణ ప్రజలు మరో నాలుగు ఏళ్ళు ఎలా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న హరీష్ అన్న మీద దాడి నేడు కౌశిక్ రెడ్డి గారి మీద దాడి ఈదా ప్రజా పాలన అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో స్కాం గ్రేస్ ప్రభుత్వాన్ని మట్టిలో కనిపించడానికి టిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ ప్రజలు నడుం బిగించి యుద్ధానికి సిద్ధమైన వేళ అతి త్వరలో రానుందని ఆశ భావ వ్యక్తం చేశారు.